# ముఖ్యమంత్రి కార్యాలయం

# తెలంగాణా ప్రభుత్వం

పత్రికా ప్రకటన Date: 23-09-2014

నిజామాబాదు కు చెందిన హాకీ క్రీడాకారిణి యెండెల సౌందర్య ను ఆదుకోవాలని ముఖ్యమంత్రి శ్రీ కె చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. భారత మహిళా హాకీ జట్టుకు కెప్టెన్ గా, వైస్ కెప్టెన్ గా సౌందర్య ప్రాతినిధ్యం వహించింది. 25 అంతర్జాతీయ పోటిలలో పాల్గొన్నది. బంగారు,రజిత, కాంస్య పథకాలు గెలిచింది. అయిన ఆమెకు ఎలాంటి ప్రోత్సాహం అందలేదు. నిజామాబాద్ ఎమెల్యే గణేష్ గుప్తా తో కలసి మంగళవారం ముఖ్యమంత్రి శ్రీ కె చంద్రశేఖర్ ను కలిసింది ఆమెకు తక్షణం రూ. 25 లక్షల నగదును ముఖ్యమంత్రి ప్రకటించారు. నిజామాబాదు పట్టణంలో 250- 300గజాల స్థలాన్ని కేటాయించాలని ముఖ్యమంత్రి కలెక్టర్ ను ఆదేశించారు. రూ . 15 లక్షలతో ప్రభుత్వమే ఇల్లు కట్టిస్తుందని ముఖ్యమంతి ప్రకటించారు.

సి పి అర్ ఓ టూ సి యం